# ధర్మ సందేహం

కోటంరాజు జనార్ధనరావు

అవి వేసంగి సెలవులు. సివిలుకోర్టులకు సెలవులు యిచ్చారు. అందుకని నేను సంవత్సరమంతా పడిన మానసిక శ్రమను తలచుకొని విశ్రాంతి అవసరమని నిర్ణయించుకుని కేవలం ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్నాను. ఎప్పుడూ పనిలో నిమగ్నుడనయి రాత్రి ఏ ఒంటిగంటకో ప్రక్కమీదకు చేరే నేను, యిరవై నాల్గు గంటలూ సంసారంలోని వివిధ పాత్రధారులకు అందుబాటయినాను. అదికూడా వారు భరించలేని పరిస్థితి వచ్చింది. నాకు చాల ఆశ్చర్యమనిపించింది. ఎందుకంటే కోర్టులున్న రోజులలో నేను ఎన్నడూ ఇంటిపట్టున వుండననీ, మాటామంతి లేదనీ విసుక్కునేవారు. ఈనాడు అన్ని సమయాలలో అన్ని విలాసాలకు అందుబాటుగా వుంటే దాన్ని కూడ భరించలేకపోతున్నారు. కారణమేమీ అనిపించింది. బాగా ఆలోచించి "అతి సర్వత్ర వర్జయేత్" అని అనుకున్నాను.

అదికాక రోజుకు పదహారు గంటలు జీవితంలోని విభిన్న ప్రకృతులుగల వ్యక్తులతో చదరంగం ఆడుతుంటే మా ప్లీడరుకు, ఈ విశ్రాంతి భయంకర నిశ్శబ్దం అనిపిస్తుంది. ఈ నిశ్శబ్దాన్ని భరించటం చాలకష్టం. అందుకనే నేను ఉత్సాహంగా ఉంటుందనీ వైవిధ్యం మంచిదనీ పప్పులో పచ్చిమిరపకాయలాగ అప్పుడప్పుడు క్రిమినల్ వర్కు కూడ చూస్తుంటాను. ఇంతవరకు భగవంతుని దయవలన వకాల్తీ పుచ్చుకోగా క్లయింటెవరూ శిక్షపొందలేదు.

మానవ ప్రకృతి చాల చిత్రమైనది. విరామం లేకుండా పని చేస్తున్నప్పుడు విశ్రాంతి కావాలనుకుంటాము. ఆ విరామమే వస్తే, అబ్బ ఈ మాంద్యాన్ని భరించలేమనుకుంటాము. అసలు మానవ ప్రకృతి ఎప్పుడూ అందనిదానికి అర్రులు చాచటమేమోననిపిస్తుంది.

ఒకనాడు ఉదయం 10 గంటలకు పెర్రీ మేసన్ నవలను చదువుతూ పడకకుర్చీలో కూర్చుని వున్నాను. ఇంటిముందు ఒక టాక్సీ వచ్చి ఆగింది. లోపలకు యిద్దరు క్లయింట్లు వచ్చారు. వెంటనే పుస్తకం మూసి వాళ్ళ సమస్య తెలుసుకునేందుకు 'బ్రీఫ్ బుక్' తీశాను.

ఆ యిద్దరిలో ఒకతను చాలా ఉద్రిక్తుడుగా వున్నాడు. కేసు గురించి చాల తీవ్రముగా — సంగతి చెప్పడం మానివేసి — ఆర్గ్యుమెంటు ప్రారంభించాడు. అప్పుడు రెండవ అతను, నా క్లయింటు వుద్దేశంలో అసలు విషయాన్ని చెప్పమరుస్తున్నాడని గ్రహించి అతన్ని వారించి తాను చెప్ప ప్రారంభించాడు.

నా క్లయింటు ఇంటి యజమాని అవ్యాజంగా క్రితంరోజు రాత్రి కరెంటు పీకేశాడు. ఇతను ఎంత ప్రయత్నించినా, నయానా భయానా కూడా ఆ ఇంటి యజమాని ప్రసన్నుడు కాలేదు. వివాదానికి కారణం ఏమీ లేదు. ప్రతి నెల కరెంటు క్రింద నా క్లయింటు దగ్గర యజమాని అయిదు రూపాయలు తీసుకుంటాడు. ఈ నెల కరెంటు ఖర్చు ఎక్కువయింది. 7 రూపాయలు ఇవ్వమన్నాడు. నా క్లయింటు అంత ఎందుకవుతుంది, బిల్లు చూపమన్నాడు. యజమాని భాగానికీ, నా క్లయింటు భాగానికీ ఒకే మీటరు. అది ఇద్దరూ సమానంగా పంచుకోవలెనని నిర్ణయం. ఇంతవరకు నా క్లయింటు అన్న ప్రకారం అయిదు రూపాయలు ఇస్తూనే వున్నాడు. ఈతనికి లోపల అనుమానం, మొత్తం బిల్లు ఐదు రూపాయలు కూడ కాదని, అంతా తనచేతనే ఇప్పిస్తున్నాడనీను. ఇవ్వాళ నా క్లయింటు నిలతీసి బిల్లు అడుగుతే ఇంటి యజమాని తనగుట్టు బయటపడుతుందని చూపించలేదంటాడు నా క్లయింటు. ఇంటి యజమానికీ నా క్లయింటుకు వాదప్రతివాదాలు తారస్థాయి చేరాయి. ఈతను బిల్లు చూపించనిదే రూపాయలు ఇవ్వనన్నాడు. వెంటనే ఇంటి యజమాని బిల్లు చెల్లించనివారికి కరెంటు సప్లయి చేయబడదని అంటూ, తన ఇంటిలో వున్న మెయిన్ స్విచ్ కాస్తా ఆపుచేశాడు. ఇరుగుపొరుగువారు ఎంత చెప్పినా వినలేదు. చివరకు ఆ వాడకట్టులో నన్నెరుగున్న వ్యక్తి ఎవరో యీ క్లయింటును నా దగ్గరకు పంపాడు.

బాగుంది! నా సమస్యకూడ తీరింది. వెంటనే కేసు స్టడీ చేసి, వ్రాయవలసిన కాగితాలు వ్రాసి రెంట్ కంట్రోల్ కోర్టుకు టాక్సీలో బయలుదేరాను. నా భార్య భోజనం చేసి వెళ్ళమంటున్నా వినిపించుకోకుండా.

కోర్టులో కాగితాలు పడవేశాను. రాతకోతలు అన్నీ చేసిన తరువాత 12 గంటలకు పిటీషను బెంచీమీదకు వచ్చింది. కోర్టువారు విషయాన్ని ఆమూలాగ్రంగా విని, కరెంటు ఆపకుండా వుండగలందులకు ఇంటి యజమానికి ఇంటెరిం (తాత్కాలిక) ఆర్డరు ఇచ్చారు. నా క్లయింటు, అది ఇంటి యజమానికి జారీ చేసేందుకు కోర్టు అమీనును తీసికొని మేము వచ్చిన టాక్సీలో వెళ్ళాడు. ఆ తొందరలో నా పార్టీ థాంక్స్ చెప్పాడే గాని, నన్ను ఇంటికి తిరిగి టాక్సీలో పంపాలన్న విషయమే మరచిపోయాడు. మానవ ప్రకృతికి నవ్వుకుంటూ నేను కాంపౌండు అవతల వున్న బస్సు స్టాండుకు బయలుదేరాను.

*   *   *

మా వూళ్ళోని సివిలు, క్రిమినలు కోర్టులన్నీ విశాలమైన 9 ఎకరాల కాంపౌండులో వున్నాయి. అందుకని ఒక్కసారి ఆ కాంపౌండులో కాలు పెడితే సత్యాసత్యాలు, పాపపుణ్యాల మధ్య నలిగిపోయి సాయంకాలందాక బయటపడే అవకాశం లేదు. అన్ని కోర్టులు అక్కడే వున్న కారణంచేత గవర్నమెంటు వారు న్యాయసముద్ధరణకై సాక్ష్యం చెప్పవచ్చే వారికని ప్రత్యేకంగా బంగళా పెంకులతో ఒక షెడ్డు కట్టించారు. అదేం ఖర్మమోగాని ఈ సాక్షులు సాధారణంగా కోర్టు వరండాలోనే తచ్చాడుతూ, తమ ముందుపోయిన సాక్షిని, ఏవిధంగా క్రాస్ ఎగ్జామిన్ చేశారా, ఆలోటుపాట్లను తాను ఏవిధంగా పూడ్చాలా అన్న ఆత్రుతతో, దుబాషీల ద్వారా అందచేయబడే కబుర్లకై నిరీక్షిస్తూ, పచార్లు చేస్తుంటారు. అందుకని సాక్షుల షెడ్డు సాధారణంగా ఖాళీగా వుంటుంది. పోలీసువారు విచారణ కొరకై తేబడే ముద్దాయిలను అక్కడ కూర్చుండబెట్టి, ముద్దాయి చేతికి ఒక బేడీ తగిలించి రెండవబేడీ తన చేతికి వేసుకొని, కేసు పిలుపుకై కునికిపాట్లు పడుతూంటారు. ఆ దృశ్యం చూసినప్పుడెలా ఆ యిద్దరిలో నేరస్తుడెవరు? దోషి ఎవరు? అనిపించవచ్చు. నా క్లయింటు తన అవసరం తీరిందన్న సంతోషంలో నన్ను మరచి వెళ్ళి



పోయిన చిత్ర ప్రకృతిని మననం చేసుకుంటూ అష్టిషు దగ్గరకు వచ్చారు.

ఇంతలో ఒక స్త్రీ కేకలు వినపడ్డాయి. "నేనే నేరం చేయలేదు. నన్ను విడిచి పెట్టండి" అని అంటోంది. పెద్దుల్లోంచి దూకి పారిపో ప్రయత్నిస్తోంది. సర్కారు వారు స్త్రీ నేరస్థుల సౌకర్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక స్త్రీ రక్షక భటశాఖను తయారు చేశారు. ఎప్పుడయితే ఈ నేరస్తురాలు దూకి పారిపో ప్రయత్నించిందో ఆమె దగ్గర నిల్చున్న రక్షక భటురాలు, గత్యంతరం లేక కవ్వుమని కేక వేసింది. అబ్బ కదూ! ఇంతలో ప్రక్క నిల్చున్న ఒక రక్షక భటుడు పరుగెత్తు కెళ్ళి ఆ నేరస్థురాలి జుట్టు పుచ్చుకొని లాక్కొని వస్తున్నాడు. నేరస్థురాలు గింజుకుంటోంది. అతను సహించలేక ఆమెను ఒక్కటి దవడమీద కర్రతో లది కొట్టాడు. నోటి వెంబడి నెత్తురు కారటంతో నేరస్తురాలు గాభరాపడి రోదన ప్రారంభించింది. ఎందుకనో నాకు రక్షకభటుడు తన కర్తవ్యతా నిర్వహణలో తన అధికారాన్ని దుర్వినియోగం చేశాడని పించింది. దక దకా ఆ పెద్దదగ్గరకు వెళ్ళి, ఆ పోలీసును మందలించాను. వాడు "ఏం చేయమంటారు సార్! ముండ పారిపోతోంది చేసింది చాలక" అన్నాడు, నేను అనవసర విషయాలలో జోక్యం చేసుకుంటున్నట్లుగా చూస్తూ!

"ఏమన్నా చేయనీ గాక కొట్టేందుకు నీకేం అధికారం వుంది" అన్నాను.

"సార్! మా డ్యూటీ మాకు తెలుసు. మేము కష్టపడి కేసు రిజస్టరు చేయటం,- తిమ్మిని బమ్మిని చేసే. అదిగో ఆ "సర్వ సందేహం" (Benefit of Doubt) వుంది కాబట్టి ముద్దాయి నిర్దోషి అనటము. ఇంకేం! కోర్టువారు విడిచి పెట్టడమూ, మమ్మల్ని పై అధికారులు సంజాయిషీ అడగటమూ, దర్యాప్తులో ఎందుకు లోటు జరిగిందో చెప్పమని. మాకు తెలవదు సార్! మీ పీనల్ల సంగతి" అన్నాడు. నా యిరుగుపొరుగు మనుష్యులు ప్రవృత్తి నిరోధాన్ని, వైషమ్యాన్ని పురస్కరించుకొని,

నాం తీసని కోప ం వచ్చింది వాడి
పలికింది కొంత కాకపోతే కొం
అయినా నిజమని తెలిసినప్పటికీ! వెంట
"ఏమోయి! నీ నెంబరు చెప్పు. కోరువా
రిపోర్టుచేస్తాను ముద్దాయిని కొట్టుతున
విని" అన్నాను. ఇందాకటనుంచి తీవ్రం
వున్న కానిస్టేబుల్ ఎందుకనో కొంచె
జంకినట్లు కనపడాడు. వెంటనే కా
ఆర్గ్యుమెంటు ధోరణిలో "ఎందుకుసా
ఈ నేరసురాలిని వెనకేసుకొచ్చి
నోట్లో గుమ్మకొడతారు. ? మీ వంటి
గారింట్లో వండిగిన్నె దొంగిలించి

# ★ ధర్మసందేహం ★

పైగా పారిపో ప్రయత్నిస్తోంది. అటువంటి ఆమె మీదృష్టిలో నిర్దోషి; కర్తవ్యం కోసం పట్టుకొని గదమాయించిన నేను, దోషిలా కనపడుతున్నాను. మీరు ఏం న్యాయవాదులండీ" అన్నాను.

నేను తిరిగి సమాధానం చెప్పేలోపల, యిందాకటినుంచి నోటినుండి కారుతున్న నెత్తురువత్తుకుంటూన్న ముద్దాయి "బాబు! నేను నేరంచేయలేదు. నన్ను అనవసరంగా పట్టుకున్నారు. కాపాడు బాబూ!" అంది.

నేను ఆమెవంక పరకాయించి చూశాను. నలభయి ఏళ్లుంటాయి. మనిషి బలహీనంగా సన్నగావుంది. జీవిత సమస్యలను ఎదుర్కోవటంతో తలంతా తెల్లబడి పోయింది. ముఖాన్న అర్థరూపాయంత బొట్టువుంది. ఆమె పెద్దకళ్లలోంచి చూస్తే గతంలో ఈమె ఒక సంపన్న కుటుంబీకురాలని, కాలపరిణామంలో ఈస్థితికి వచ్చిందని తోచింది. అయినా క్రాస్ ఎగ్జామిన్ చేస్తేగాని నమ్మని ప్లీడర్ల జాతివాణ్ణి కాబట్టి వెంటనే ఆమెను నమ్మలేక పోయాను.

"ఏమమ్మా! నిజంగా నేరం చెయలేదా" అన్నాను.

"లేదు బాబూ! నాయీకుంకంపైన ఆన" అంది. ఎందుకనో నాలో ఆమెమాటపట్ల నమ్మకం కలగసాగింది.

"మరి ఎందుకు పట్టుకున్నారు" అన్నాను.

"నా ఖర్మ" అని భోరుమని ఏడుస్తూ కాళ్ళమీద పడింది.

నాలో నమ్మకం స్థిరపడింది. అంతరాత్మ ఆమె నిర్దోషిఅని వాదించసాగింది. మనస్సు కేసు పట్టుకోమని ఆజ్ఞాపించింది.

తిరిగి క్రిమినలు కోర్టులోకి బయులుదేరి వెళ్లాను, రికార్డు చదువుదామని.

* * *

అప్పుడే మేజస్ట్రేటుగారు ఫలహారానికి వెళ్ళారు. దొరముందు వాయిదా పొందలేక చిత్రగుప్తుని (బెంచీక్లర్కు) ప్రసన్నుని చేసి, వాయిదా సంపాదించేందుకు పార్టీలు, ఎందరు ప్లీడర్లు ఆశించుట్టూ గుమికూడి, వాయిదాలు వేయించుకుంటున్నారు. దొరగారు తన బెంచిమీద కేసులు చాల వుండటంచేత ఇరుపక్షాలూ వాయిదాకోరితే కేసులు వాయిదా వేసే అధికారం చిత్రగుప్తునికిచ్చారు. అతడు ఆ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడు.

గత్యంతరంలేక నేనుకూడా ఆ గుంపులోకి చొచ్చుకువెళ్ళి అతని ప్రసన్న వీక్షణాలు నావంక తిరిగినప్పుడు పై నేరస్థురాలి రికార్డు యిమ్మన్నాను.

"ఆమె అన్ డిఫెండెడ్ (వకాల్తాలేదు) సార్! సాక్ష్యాలు రికార్డు చేయబడ్డాయి. ఆమెస్టేటుమెంటును కోర్టువారు లంచి తరువాత తీసుకుంటారు" అన్నాడు.

"మంచిది. ఇంకా అవకాశమున్నదన్న మాట. ఆమెతరఫున నేను అప్పియర్ అవుతున్నాను. రికార్డు ఒకసారి యివ్వు చూస్తాను" అన్నాను.

"మీ యిష్టం సార్! లాభంలేదు. కేసు చాల స్ట్రాంగుగా వుంది. మీ పేరు పాడవుతుంది. సార్" అన్నాడతడు.

అతని అభిప్రాయం విన్నాక భయం వేసింది క్షణంసేపు. ఈ నా ఐదేళ్ళ ప్రాక్టీసులో యింతవరకు నేను డిఫెండుచేయగా ఎవరికీ శిక్షపడలేదు. ఆ ప్రతిష్ఠకు, ఈమె మచ్చ తెస్తుందా అని అనుమానం కలిగింది.

మళ్ళీ నవ్వుకున్నాను నా ఆత్మవంచనకు. అది వాళ్ళ అదృష్టం కాని నాదేముంది. నేనెవరని ఆమె దోషి అని నిర్ణయించేందుకు. ఆ కర్తవ్యానికి సర్కారు ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. ఆ పాపపుణ్యాలు వారివే. నేను కేవలం ముద్దాయికి తగు విచారణ జరిగిందా లేదా అని చూచే నిమిత్తమాత్రుడిని మాత్రమే. కేసులో నిజానిజాలతో నాకు నిమిత్తం లేదు. నేరం చేసి వుంటే ఆమె తప్పక దండనార్హురాలు. నేరం చేసి వుండకపోతే ఆమె శిక్షను పొందకూడదు. దానికి వ్యతిరేకంగా జరిగితే న్యాయవాదినైన నేను చూస్తూ ఊరుకోవడం మానవధర్మం గాని, నా వృత్తి ధర్మం కాని కాదు.

"కాదులే! ప్రయత్నిద్దాము. ఆమె తను నిర్దోషి అంటోంది" అన్నాను.

"అందరూ నిర్దోషులే. అవునని ఎవరు ఒప్పుకుంటారు సార్! మనము కలియుగంలో వున్నాము" అంటూ సణుగుతూ రికార్డు యిచ్చాడు అతడు.

నేరస్తురాలి పేరు సుశీల! ఎందుకనో ఆ పేరు చదవడంతో, నా నమ్మకం మరింత దృఢపడింది ఆమె నేరం చేసి వుండదని; చేయలేదనీ—

ఆమె తరఫున వాదించే ప్లీడరు లేని కారణంచేత ప్రాసిక్యూషను సాక్ష్యమును ఎవరూ క్రాస్ ఎగ్జామిన్ చేయలేదు. కోర్టువారు కూడా ప్రాసిక్యూషను సాక్ష్యమును నమ్మినట్లున్నారు. సాక్ష్యమును పరీక్ష చేయలేదు. ముగ్గురు సాక్షులను విచారించారు— వస్తువును పోగొట్టుకున్న కమీషనరుగారు, పంచనామా చేసినప్పటి సాక్షి, నేరముగురించి దర్యాప్తు చేసిన పోలీసు వుద్యోగి.

వారిసాక్ష్యమువలన తేలిందేమిటంటే: 25 రోజుల క్రిందట పండుగనాడు, కమీషనరు గారింట్లో వెండిగిన్నె పోయింది.

కమీషనరుగారి భార్య ఆగిన్నెకోసం యిల్లంతా గాలించింది, భర్తకు తెలియబరచింది. అంతా వెతికారు. చివరకు వంటమనిషి తీసివుంటుందని నిర్ణయించుకుని, పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వచ్చి ఈమెను అరెస్టుచేసి, స్టేషనుకు తీసుకువెళ్ళారు. మర్నాడు సాయంకాలానికి దొడ్లో గిన్నె భూమిలోపాతబడి దొరికింది. ఈమే దాచిందని తేల్చారు కమీషనరుగారు. తిరిగి పోలీసులకు తెలియబరచగా, ముద్దాయిని తిరిగి దొరికిన స్థలానికి తీసుకువచ్చి, పంచనామా చేసి, నేరము ఆమెపై మోపి కేసు రిజిస్టరు చేశారు.

కమీషనరుగారు చాల గట్టిగా సాక్ష్యము చెప్పారు. ఈ నేరస్తురాలుతప్ప యింకెవరూ తీసేందుకు అవకాశం లేదన్నారు. తనకు గట్టి విశ్వాసముందన్నారు. ఇంతకు పూర్వం ఈమె వంటపనిచేసిన యింట్లో గూడ ఈమె దొంగతనం చేసిందన్న నేరంతోనే పనిలోంచి తొలగించబడిందని, అయినప్పటికి దయార్ద్రహృదయులైన తాము, ఈమెవచ్చి యేడ్వగా, తిరిగి జీవించేందుకు అవకాశమివ్వాలన్న వుద్దేశ్యంతో పని యిచ్చారని తమకు మానవజాతిపైగల నమ్మకాన్నే కూలద్రోసిందని, ఆదర్శాలూ అతి

---

కమల: ఏమే విమలా! ఈ మధ్య చాలరోజుల బట్టి మీ మొగుడూ పెళ్లాలిద్దరూ మాటలాడుకోవడం లేదట? ఏం జరిగింది? ఎవరు గెల్చేరు.

విమల: (గర్వంతో) నేనే ఇంకెవరు గెలుస్తారు. ఆయనే మొదట నాతో మాట్లాడేరు.

కమల: చెప్పు ఏమన్నారు?

విమల: నిన్న రాత్రి చీకట్లో నేను జారి వాకట్లో దభేలుమని పడ్డా. తక్షణం ఆయన గదిలోనుండి యెవరు వారన్నారు. అప్పుడు నేను, నేనన్నాను.

---

యాలూ అంటూ పై స్థాయిలో చెప్పారు. పంచనామా చేయగా, ప్రసన్న సాక్షి. గిన్నెను ఆమె చేతిలో చూచానని. తాను దొంగిలించినట్లుగా ముద్దాయి తన సమక్షంలో ఒప్పుకుందని, తాను ఆ గిన్నెను గుర్తుపట్టగలనని నొక్కి వక్కాణించాడు. నేరము గూర్చి దర్యాప్తు చేసిన పోలీసు వుద్యోగి, తను చాల శ్రమపడి కేసు దర్యాప్తు చేశాడని కమీషనరు గారు చెప్పగా యిల్లంతా చూచాడని, మొదటిరోజున ఎక్కడా గిన్నె దొరకలేదని, తనకు తీరని అనుమానం గలిగి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండులో ఉంచాడని, మరునాడు తిరిగి కమీషనరు గారు ఆ గిన్నె దొడ్లో వంటయింటి దగ్గర భూమిలో పాతిపెట్టివున్నదని ఫోనుచేయగా తాను వెళ్లి చూచాడని, భూమిలో గిన్నె దొరికిందని, తరువాత ముద్దాయిని తీసుకువచ్చి చూపగా, నేరమువప్పుకున్నదని పంచనామా చేసి కేసు రిజిస్టరు చేశాడని, చాల కొద్ది కాలములో ఈ నేరమును రుజువుచేయగలిగానని గర్వముగా చెప్పాడు

సాక్ష్యమును గట్టిగా మననం చేసుకుని, కావలసిన పాయింట్లు నోటు చేసుకొని, రికార్డును "[illegible]" చేశాను. మేజిస్ట్రేటుగారు 2-30 గంటలకు తిరిగి వస్తారని తెలిసింది. ఇంకా నాకు వ్యవధి వుంది. ముద్దాయిని కలిసి, అభిప్రాయాలు తెలుసుకునేందుకు అనుమతికై దరఖాస్తు పెట్టాను. చిత్రగుప్తుడు ప్రసన్నుడై లంచి తీసుకుంటున్న దొరగారు చెయ్యి సంతకం పెట్టించారు. వెంటనే తిరిగి [illegible] వున్న కొద్ది వ్యవధిలో నా క్లయింటుతో మాట్లాడి కర్తవ్యం ఆలోచించుకొందామని.

* * *

2-30 గంటలకు మేజిస్ట్రేటుగారు గద్దె మీదకు వచ్చారు. విచారణ ప్రారంభమయింది. నాకు సాక్షులను క్రాసు పరీక్ష చేసే అవకాశం ఇచ్చారు.

కమీషనరుగారు వచ్చారు చాల చిరాకుతో. అనుకోని ఈ సంఘటనను ఎట్లా ఎదుర్కోవాలా అని మధనపడుతున్నారు. చిరాకు వారి ముఖంలో కనబడుతోంది. నా ప్రశ్నలకు ఎదురు చూస్తున్నారు.

బాగా ఆలోచించి చూచాను. అటువంటి వ్యక్తిని పరీక్ష చేయడం చాలా కష్టమున్నూ, ప్రమాదమున్నూ. ఎందుకంటే వారు నేరము ఏవిధంగానైనా ముద్దాయిపై మోపి రుజువు చేసేందుకు అనువైన సాక్ష్యమిస్తారు. వారు ఇచ్చిన జవాబు వృధాపోకూడదు.

నిజానికి వారు ఇచ్చిన సాక్ష్యము కేవలం ఊహ, అనుమానాలపై ఆధారపడి వున్నది. అది క్రిమినల్ లాలో తగిన సాక్ష్యము కాదు. దానిపై ఆధారపడి శిక్ష వేయరాదు. అటువంటి సమయములో వారిని కదిలించి, కవ్వింపచేసి మంచిదని కానిపించింది. అందుకని ముక్తసరిగా చిన్నచిన్న ప్రశ్నలు వేసి తప్పుకుందామనుకున్నాను.

ప్ర: మీరు ఆమె దొంగతనం చేయగా చూడలేదు కదా?

జ: భలే ప్రశ్న వేశారు. మా స్త్రీ నేను ఊరుకునేంతటి అవివేకిని కాదు.

ప్ర: మీ యింటివారిలో కూడ ఎవరూ చూడలేదు!

జ: "నాన్సెన్సుగా చేస్తారా ప్రశ్న?"

"చూచారా? లేదా? ఇది కోర్టు. మీరు పెద్ద అధికారులు అయివుండవచ్చు. అదికాక మీరు సాక్షి. ప్రశ్నకు జవాబు చెప్పవలసినదేగాని తిరిగి ప్రశ్నలు వేసే అధికారం లేదు. దానికి కోర్టువారు సహించరు" అన్నాను.

మేజిస్ట్రేటువారు మధ్యస్థంగా 'మీరు అడిగిన దానికి జవాబులు చెప్పండి" అన్నారు.

సాక్షి మామూలు ప్రపంచంలోకి, కోర్టు వాతావరణంలోకి దిగి వచ్చారు. కాస్త చిన్నబుచ్చుకున్నారు. "ఎవరూ చూడలేదు" అని జవాబు చెప్పారు.

ప్ర: మరి మీకు ముద్దాయిపైన అనుమానమున్నమాట!

జ: ఆమె తప్ప యింకెవరు చేసివుండడానికి అవకాశము లేదు.

ప్ర: అది మీ అభిప్రాయం. పనిమనిషి చేసిందంటున్నాను. ఏమంటారు?

జ: చేయలేదు. ఈ ముద్దాయియే చేసింది.

ప్ర: ఎందుకని మీరు ఆ నిర్ణయానికి వచ్చారు?

జ: పనిమనిషి చేయలేదంటోంది. అదికాక మా యింటో 6 ఏండ్లబట్టి పని చేస్తోంది. చాల నమ్మకస్తురాలు.

> మొదటివాడు : మీరు ఉదయం ఎప్పుడు లేస్తారు.
>
> రెండవవాడు : సూర్యకిరణాలు నా గదిగుమ్మం దగ్గర పడగానే.
>
> మొదటివాడు : అట్టే అంత ఆలస్యము కాదే!
>
> రెండవవాడు : కాదండి నా గదిగుమ్మం పడమటివైపు వుంది.
>
> మైవరపు వెంకట యజ్ఞేశబాబు.
> పెద్దాపురం.

ప్ర: ముద్దాయి కూడ చేయలేదని అంటోంది కదా!

జ: అందరూ నేరస్థులు అట్లాగే అంటారు. నాకు గట్టి నమ్మకం. ముద్దాయే చేసి వుంటుంది.

ప్ర: ముద్దాయిపై నేరం మోపినప్పుడు తాను ఆ గిన్నె తోమడానికి పనిమనిషికి వేసిందని, తోమిన తర్వాత అది తిరిగి యిచ్చినట్లుగా తనకు గుర్తు లేదని ముద్దాయి చెప్పిందికదా!

జ: అవును.

ప్ర: ఎందుకని పనిమనిషియిల్లు వెతికించలేదు?

జ: అది దొంగిలించే మనిషి కాదు గనుక.

ప్ర: పనిమనిషి ఎన్నాళ్ళబట్టి మీ యింట్లో పనిచేస్తున్నది?

జ: ఆరేండ్లబట్టి. చాల నమ్మకస్తురాలు.

ప్ర: నేరం జరిగిన సాయంకాలం, ఆమె పనిలోనికి రాలేదు.

జ: అవును, రాలేదు.

ప్ర: ఎందుకని?

జ: జ్వరం వచ్చింది.

ప్ర: మరునాడు ఉదయంకూడ పనికి రాలేదు.

జ: అవును.

ప్ర: మరి ఈ రెండు పూటలు ఎవరు అంట్లుతోమారు.

జ: దాని చెల్లెల్ని పంపించింది.

ప్ర: మూడు నెలల క్రిందట, మీ యింట్లో కూర పెట్టి గిన్నె యివ్వగా మూడు రోజుల వరకు గిన్నె తిరిగి యివ్వలేదు. అప్పుడు ముద్దాయి యింటి ఆమెతో చెప్పగా అది మరచిపోయినానని తెచ్చి యిచ్చింది కదూ.

జ: ఆ విషయం మా ఆడవాళ్ళకు తెలుసు.


ప్ర: ముద్దాయిని పట్టుకొన్నప్పుడు, ఆ వెండి గిన్నెను పని మనిషికి తోమటానికి యిచ్చానని ఆమె గోల చేసినప్పుడు, దాని చెల్లెలు పని చేస్తోందికదూ.

జ: అవును.

ప్ర: మరునాటి ఉదయం కూడ గిన్నె దొరకనప్పుడు, మీ ఆడవాళ్లు పనిమనిషి చెల్లెల్ని, దానికి గిన్నె తోమటానికి యిచ్చారేమో కనుక్కొని చెప్పమనలేదా?

జ: ఏమో నాకు తెలియదు.

ప్ర: పనిమనిషి చెల్లెలు యింటికి వచ్చి దాన్ని అనుమానిస్తున్నారని చెప్పింది అది వెంటనే చెల్లెలితో గిన్నెను పంపి మట్టిలో పూడ్పించి, సాయంకాలం చెల్లెలుతో కే యింటి యజమానురాలికి చూపించింది తరువాత పోలీసువారు పంచనామా చేసి ముద్దాయిని జైలుకు పంపిన మరునాడు ఉదయం పనిమనిషి పనిలోకి వచ్చింది.




మీ ఆరోగ్యమును, జీవశక్తిని, బలమును
పెంచు రుచికరమైన పానీయము
తయారు చేయువారు
ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్
లిమిటెడ్, విజయవాడ.
—NVKM

# ★ ధర్మసందేహం ★

'ఆ వివరాలు తెలియవుగాని, గిన్ని దొరికిన మరునాడు ఉదయం నుంచి పనిమనిషి కనుపించుటలేదని గమనించాను" అన్నారు.

నా ప్రశ్నలు పూర్తి అయ్యాయి.

నిరుత్సాహంతో కమీషనరుగారు బోనుదిగారు.

తరువాత పంచనామా చేయబడ్డప్పుడు వున్న సాక్షి వచ్చాడు. మనిషిని చూడగానే చిలుకపలుకులు పలికే బుద్ధిమంతుడులాగ కనబడుతున్నాడు పరీక్ష ప్రారంభించాను.

ప్ర: నువ్వేం పని చేస్తావు?

జ: బజారుకంబడి తిరుగుతూ బట్టలు అమ్ముకుంటాను డి

ప్ర: రోజుకు ఎమాత్రం సంపాదిసావు?

జ: నాలుగయిదు రూపాయలు సంపాదిస్తాను.

ప్ర: పంచనామా ఎక్కడ జరిగింది?

జ: పోలీసు స్టేషనులో.

ప్ర: నిన్నెవరు పిలుచుకొచ్చారు?

జ: నేను ఆ దారెంబడి పోతుంటే కానిస్టేబులు పిలుచుకువచ్చారు.

ప్ర: నీవు వెళ్ళేటప్పటికి, వెండిగిన్నె సబ్ ఇన్స్పెక్టరుగారి బల్లమీద వున్నది. ముద్దాయి ప్రక్కన నిలబడివుంది. అవునా?

జ: అవును.

ప్ర: పోలీసువారు ఆమె దొంగతనము చేసిందని చెప్పుకుంటున్నారు అవునా!

జ. అవును

ప్ర: నీవు ఆమెను అడిగావా నిజమేనా అని?

జ: వారిమాట నమ్మనుసార్! పోలీసు వాళ్ళు అబద్ధాలాడుతారా సార్!

ప్ర: తరువాత కాగితంమీద యేదో వ్రాసి నీ సంతకం తీసుకున్నారు అవునా?

జ: ఈ మాటే వ్రాశామని చెప్పితే సంతకం చేశాను.

ప్ర: ఉద్యోగం వీకు రాదుగా.

జ: రాదు సార్.

ప్ర: ఈ గిన్నెను ఆనాడు చూశావు, తిరిగి యివ్వాళే చూస్తున్నావు అంతేనా.

జ: అంతేను సార్.

ప్ర: దానిమీద గుర్తులు చెప్పగలవా?

జ: ......

ప్ర: ఇవ్వాళ కోర్టులో వున్నది కనుక నీవు అదేనని చెపుతున్నావు అంతేనా.

జ: అదికాకపోతే కోర్టులోకి ఎలా వస్తుంది సార్!

తరువాత. కేసుకరించి దర్యాప్తుచేసిన పోలీసు ఆఫీసరు వచ్చారు వారికి అప్పుడే పైపుదంతం అందచేయబడ్డట్టుంది. కొత్త ఉత్సాహంగా వచ్చారు. అయినా ఆఖరిప్రశ్నకు గట్టిగా చెద్దామనే వుద్దేశ్యంతో బింకంగా నిలబడి నా ప్రశ్నలకు ఎదురు చూడసాగారు

ప్ర: మీరు కబురు అందగానే కమీషనరుగారి యిల్లంతా వెతికారుకదా?

జ: అన్ని మూలలూ వెతికాను. కాని కనపడలేదు.

ప్ర: కమీషనరుగారికి తనకు తీరని అనుమానం ముద్దాయిపై వున్నదన్నారు.

జ అవును! అందుకనే ఆమెను అరెస్టు చేశాను సొమ్ము పరారి చేయకుండా వుండేందుకై

ప్ర: ముద్దాయి తాను దొంగతనము చేయలేదని మీతో వాదించిందే.

జ: అందరూ నేరస్తులు అట్లానే అంటారు.

ప్ర: గిన్నెను పనిమనిషికి తోటమాలికి యిచ్చినట్లు చెప్పింది.

జ: చెప్పింది! కమీషనరుగారు కాని, నేనుగాని నమ్మలేదు.

ప్ర: పనిమనిషిని గాని, దాని చెల్లెల్నిగాని విచారించారా?

జ: అనుమానం లేనప్పుడు విచారించటం దండుగ.

ప్ర: పోనీ మీకు గిన్నె ఎక్కడైనా దాచబడిందనే అనుమానం కలిగిందా?

జ: కలిగింది కాని, ఎక్కడా దొరకలేదు.

ప్ర: మీరు గట్టి ప్రయత్నం చేశారు!

జ: నేను చాల సీనియర్ ఆఫీసరును సార్!

ప్ర: మీరు మీవెంట ముద్దాయిని రిమాండుకు తీసుకువెళ్లారు. మరునాడు సాయంకాలం మీకు కమీషనరుగారు ఫోను చేశారు, గిన్నె భూమిలో పాతిబడి దొరికిందని. మీరువెళ్ళి చూచారు. మరి మీ జైలులో వున్న ముద్దాయి పారిపోయి గిన్నెను దాచడానికి అవకాశం లేదుకదా!

జ: .........

ప్ర: కాబట్టి ముద్దాయి కాక మరింకెవరో గిన్నెను దాచటానికి అవకాశముంది. ఏమంటారు? అన్నాను.

జ: అవును! ఈ 24 గంటలలో ముద్దాయి నా కస్టడీలో వుంది. అవును మీరు చెప్పేంతవరకు తట్టలేదు సార్! నాకు తట్టలేదు. నా దర్యాప్తు అంతా కమీషనరుగారి అనుమానం వెంబడి నడిచిందికాని రెండవ బాట త్రొక్కలేదు సార్!

ప్ర: "మరి మీరు చాల సీనియరు ఆఫీసరు కదా సార్" అన్నాను.

కోర్టులోనివారంతా సంలబడి నవ్వారు. పోలీసువుద్యోగి ముఖం ఎంగిలిగడ్డలా చేసుకుని నెమ్మదిగా బయటకు జారుకున్నారు.

కోర్టువారు ఆర్గ్యుమెంటు విన్నారు. పావుగంటసేపు స్టెనోగ్రాఫరు నెమ్మదిగా జడ్జిమెంటు డిక్టేటు చేశారు.

జనం నిశ్శబ్దంగా తీర్పుకై వేచివున్నారు.

మేజిస్ట్రేటుగారు డిక్టేటు చేయడం పూర్తి చేసి ముద్దాయి వంక తల ఎత్తి చూసి

“నేరం నీవు చేశావా, లేక పని మనిషి చేసిందా అన్న ధర్మ సందేహం మీద. నీ పైన నేరం మోపబడినందుకు బలీయమైన సాక్ష్యము లేని కారణంగా నిన్ను విడుదల చేస్తున్నాను” అంటూ “నెక్స్ట్ కేస్” అన్నారు.

ప్రొసీడింగు షీటుపై సంతకం చేసి, పెన్నును లోపలి జేబులో పెట్టుకుంటూ కోర్టు హాలులోంచి బయట పడ్డాను.

* * *

గౌనుతీస్తూ బయట కాంపౌండులో నిలబడ్డాను. నా వాదంచే ఆకర్షింపబడ్డ ఒకరిద్దరు అపరిచితులు నాకు దూరంగా నిలబడి ఏవో మాట్లాడుకుంటున్నారు. బహుశా నన్ను ఎంగేజి చేయడానికై వుంటుందనుకున్నాను.

ఇంతలో ముద్దాయి చకచకా నాదగ్గరకు వచ్చి ఆనంద బాష్పాలతో నాకు చేయెత్తి నమస్కారము పెడుతూ “నన్ను రక్షించారు బాబూ. నీ ఋణం ఉంచుకోను. చచ్చి నీ కడుపున పుట్టుతాను” అంటూ నా కాళ్ళమీద బడింది.

ఆమె ఒక్కసారి చప్పున నా కాళ్ళ మీద పడడంతో ఆమె చేతులు తగిలి నా లోపలి జేబులోంచి పెన్ను క్రిందపడింది. నేను వంగి నా పెన్నును తీసుకుంటూ “నా కర్తవ్యాన్ని నేను నిర్వర్తించాను. అపనింద తొలగింది. కాని జాగ్రత్తగా బ్రతుకుతూండు” అని నెమ్మదిగా బస్సుస్టాండు వైపు నడక ప్రారంభించాను.

“బాబు! శెలవు తీసుకుంటాను” అని కృతజ్ఞతాభివందనచేసి నిష్క్రమించింది.

స్టాండు దగ్గరకు రావడంతోనే అదృష్టవశాత్తూ బస్సు వచ్చింది. లోపలకు వెళ్ళి సీటులో కూర్చున్నాను. బస్సు కదిలింది.

కండక్టరు వచ్చాడు. ‘టిక్కెట్టు సార్’ అన్నాడు. నా గమ్యస్థానం చెప్తూ జేబులో చేయి పెట్టాను. కండక్టరు టిక్కెట్టు చించి యిచ్చాడు.

పర్సు లేదు. అన్ని జేబులు వెదకి తడిమి చూశాను ఊహు! ఎక్కడా కనపడలేదు. నా యీ బాధను గమనించిన కండక్టరు ‘పర్లేదండి ఫరవాలేదు సార్’ అని నవ్వుకుంటూ ముందు ప్యాసింజర్ల దగ్గరకు వెళ్ళాడు.

నాకు చాల చిన్నతనమనిపించింది. జేబు దొంగతనానికి గురి అవడం నా జీవితంలో ప్రథమ పర్యాయమిది. వెంటనే ఆలోచనం ప్రారంభించాను. ఇది ఎవరిపని అయివుంటుందా అని. పొద్దున టాక్సీలో వచ్చాను పోవడానికి అంత కాలం లేదు. మరి యెవ్వరి పని అయి వుంటుంది...ఆ! ఇందాక సుశీల నాకు పాదాభివందనము చేస్తుండగా ఆమె చేతులు తగిలి లోపలి జేబులోని పెన్ను క్రిందపడడం దృష్టికి వచ్చింది. అబ్బా! సుశీల! పేరుమాత్రం శీలవంతమైనది. కాని శీలమెటువంటిది. నా సమక్షంలోనే యెంతటి ఘటికురాలు. ఈ పర్సు తీసుకున్న బుద్ధికానీ వచ్చే జన్మలో నా కడుపున పుట్టుతానన్నది. ఐతే! అపూర్వమైన సంతానము. అయ్యో! ఒక దొంగమాటలను విశ్వసించి అమాయకురాలైన ఒక పని మనిషిపై నిందమోపి, ధర్మ సందేహాన్ని సృష్టించి, దానికారణంగా ఈమెను కారాగారా విముక్తురాల్ని చేశానే. ఆ కారణంగా పనిమనిషి ఉద్యోగాన్ని ఏమీ వగరగా తీసివేస్తారే; అయ్యో దొంగను రక్షించి దొరను శిక్షించినట్లయింది. నా మనసు చాల పరితపించింది.

ఇదా! సుశీల నాకు చేసిన ప్రత్యుపకారం. క్రిమినల్ లాలో ధర్మ సందేహాన్ని సృష్టించిన ధర్మకర్తపై నాకు చాలకోపం వచ్చింది. నిజంగా వాళ్ళకు బుర్ర లేదనిపించింది. ఛా! మానవజాతి కేవలం కృతఘ్నమయినది.

గమ్యస్థానం వచ్చిందని కండక్టరు హెచ్చరించగా నెమ్మదిగా బస్సుదిగి ఇంటికి చేరాను.

బట్టలు మార్చుకుని కుర్చీలో కూలబడ్డాను. ఫలహారం, టీ, ట్రేలో పెట్టుకొని వచ్చి బల్ల మీద పెట్టి నా భార్య సుందరి ప్రక్కన కుర్చీలో కూర్చుంది.

ఇక ప్రాపంచిక ప్రపంచంలోకి వచ్చి, నా భార్యకు ఇవాళ జరిగిన విషయం అంతా చెప్పాలని “సుందరీ” అన్నాను.

అది మా ఇరువురకు మామూలు. కోర్టులో జరిగిన, చేసిన పాపపుణ్యాలు - మొత్తంగా ఏకరవు పెడితే నేగాని నాకు శాంతి లభించదు.

“ముందు ఫలహారం కానీండి చాల అలసిపోయినట్లున్నారు. ఇక కేసు అంతా నా ముందు లంచ్ అయింతరువాత ఆర్గ్యుమెంట్ చేయవచ్చు” నంది చిలిపిగా నవ్వుతూ.

మా ఇంటికి పెద్దదిక్కు ఆమే గనుక నెమ్మదిగా ఫలహారం చేయడం ప్రారంభించాను.

“సరే కానీండి! కోర్టునుంచి ఎట్లా వచ్చారు” అంది, మరికొంత ఫలహారం వద్దన్నా వడ్డిస్తూ.

“ఏం! బస్సులో వచ్చాను” అన్నాను.

“మరి పర్సు ఇంట్లో మరచివెళ్ళారు కదా! మీ ప్లీడరుగారి నడిగి బస్సుచార్జి తీసుకుని ఎక్కించుకున్నారా ఏమిటి? నిజం చెప్పండి. కోర్టునుంచి నడిచివచ్చినట్లున్నారు. ఇంకొంచెం తినండి చాల అలసిపోయారు” అంది నవ్వుతూ.

నాకు చాల ఆశ్చర్యమేసింది. ఏమిటి నిజంగా నేను పర్సు తీసుకువెళ్ళలేదా!

అయ్యో! కోర్టులో ధర్మసందేహాన్ని గూర్చి అంతగట్టిగా వాదించిన నేను, నా క్లయింటుపట్ల ధర్మసందేహానికి ఆస్కారం ఇవ్వలేకపోయానే! అనవసరంగా అనుమానించి సుశీలను దోషిగా నిర్ణయించానే! అందుకనే న్యాయవేత్తలు అన్నారు “నీవు న్యాయవాదవే కాని న్యాయమూర్తివి కావు” అని.

గట్టిగా పగలబడి నవ్వడం ప్రారంభించాను. ఒక్కసారిగా, నా భార్య విత్తరపోయి “ఏమిటండీ?” అంది.

